ఓటెత్తిన జనం

పోలింగ్ ముగిసే సమయానికి 73.35 శాతం ఓటింగ్

- 6 గంటల తర్వాత కూడా చాలా బూత్‌ల్లో బారులు తీరిన ఓటర్లు
- మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు పోటెత్తారు
- చెదురు మదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

కావలి: సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. కావలి నియోజకవర్గంలో గతంలో ఎన్నడు చూడని విధంగా జనం ఓటెత్తారు. పోలింగ్ ముగిసే సమయానికి 73.35 శాతం ఓట్లు పోల్ కాగా, ఆ తర్వాత కూడా చాలా బూత్‌ల్లో ఓటర్లు బారులు తీరి ఉండడం గమనార్హం. అల్లూరు, కావలి మండలంలో స్వల్పస్థాయిలో ఒకటి.. రెండు చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత కూడా చాలా పోలింగ్ కేంద్రాల్లో రద్దీ తగ్గకపోవడం ఓటర్ల చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది. వృద్ధులు, దివ్యాంగులు ఎండ వేడిమిని కూడా లెక్క చేయకుండా వీల్‌చైర్‌లో వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నియోజకవర్గంలోని కావలి పట్టణం, రూరల్ మండలం, అల్లూరు, బోగోలు, దగదర్తి మండలాల్లో మొత్తం 2.38 లక్షల మంది ఓటర్లు ఉండగా అధికారులు 314 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలు ఓటర్లతో నిండిపోయాయి. దీంతో ఉదయం తొమ్మిది గంటలకే 6.6 శాతం పోలింగ్ నమోదైంది. 11 గంటలకు 19.45 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 34.75 శాతం, మూడు గంటలకు 57.65 శాతం, సాయంత్రం నాలుగు గంటలకు 61.15 శాతం, సాయంత్రం ఐదు గంటలకు 67.12 శాతం, ఆరు గంటలకు 73.35 శాతం ఓటింగ్ నమోదైంది. ఆరు గంటలకు కూడా క్యూలో ఓటర్లు నిండుగానే ఉన్నారు. కాగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు చోటుచేసుకున్నా అధికారులు, పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పరిస్థితి అదుపు తప్పకుండా చర్యలు చేపట్టారు. ముసునూరులో మహేష్‌రెడ్డి అనే వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీకి చెందిన నేరచరితులు వంశీ, కార్తీక్ మరి కొందరు కార్యకర్తలు కలిసి దాడి చేశారు. అక్కడ పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. అల్లూరు రామకృష్ణా జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ నాయకుల మధ్య స్వల్ప



బిట్రగుంట: బోగోలులోని పోలింగ్ కేంద్రంలో సాయంత్రం ఐదు గంటల సమయంలో కూడా బారుల తీరి ఉన్న ఓటర్లు

వివాదం నెలకొంది. టీడీపీ తరఫున బీద రవిచంద్ర పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకోవడంతో వైఎస్సార్ సీపీ తరఫున మన్నెమాల సుకుమార్‌రెడ్డి కూడా పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. అయితే పోలీసులు ఇరు వర్గాలకు సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. బీరంగుంటలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఉప సర్పంచ్ చరణ్, మరో కార్యకర్తపై టీడీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. వైఎస్సార్ సీపీ వర్గానికి చెందిన కారును ధ్వంసం చేశారు. చరణ్‌కు రక్తగాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఓటింగ్‌కు పోటీపడిన మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు

గతంలో ఎన్నడూ చూడని విధంగా ఉదయం 6.30 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. ఎండ తీవ్రత వేళలోనూ, సాయంత్రం వేళలోనూ మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. సంక్షేమ పథకాల లబ్ధిపొందిన ఆయా వర్గాలు తిరిగి తమ సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలనే తాపత్రయం కనిపించింది.

బోగోలులో ఓటెత్తిన చైతన్యం

బోగోలు మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం ఏడు గంటల నుంచే రద్దీ నెలకొంది. మండల పరిధిలో మొత్తం 52 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా దాదాపుగా అన్నీ కేంద్రాల్లో ఉదయం ఏడు గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు. ఒకటి రెండు చోట్ల వీవీ ప్యాట్‌ల్లో చిన్న చిన్న సమస్యలు రావడం మినహా ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభమైంది. ఉదయం ఏడు గంటల నుంచి గంట గంటకు ఓటర్ల సంఖ్య పెరుగుతుండడంతో పోలింగ్ కేంద్రాల ఎదుట క్యూలైన్లు నిండిపోయాయి. ముందుగా నీడ కోసం వేసిన



బిట్రగుంట: బోగోలు 195వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు కుటుంబ సభ్యుల సహాయంతో వచ్చిన దివ్యాంగ యువతి

షామియానాలు సరిపోకపోయినా ఓటర్లు ఎండలో నిల్చొనే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎదురు చూశారు. వృద్ధులు, దివ్యాంగులు కూడా కుటుంబ సభ్యుల సహాయంతో వీల్ చైర్లలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఆదర్శంగా నిలిచారు. 40 శాతం పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం ఆరు గంటల వరకు కూడా రద్దీ తగ్గలేదు. ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించేకునేందుకు ముందు రావడంతో గతంలో కన్నా అధికంగా పోలింగ్ నమోదవుతున్నట్లు తెలిసింది.

చరిత్రాత్మక తీర్పుతో వైఎస్సార్‌సీపీకే పట్టం

కావలి: రాష్ట్ర ప్రజలంతా తమ చరిత్రత్మాక తీర్పుతో మళ్లీ వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టేలా తమ ఓట్లను ఈవీఎంల్లో నిక్షిప్తం చేశారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలిలో సోమవారం ఆయన మీడియా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఘన విజయంపై ధీమా వ్యక్తం చేశారు.

ఓటేసిన బీద, కాటంరెడ్డి



అల్లూరులో ఓటు హక్కును వినియోగించుకున్న కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు

అల్లూరు: రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు తన స్వగ్రామం ఇస్కపల్లిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు అల్లూరు బోర్డ్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

రాష్ట్రమంతా మళ్లీ జగనే రావాలని ముక్తకంఠంతో కోరుకుంటుందని తెలిపారు. ప్రజాసంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే మళ్లీ పట్టం కట్టేందుకు ప్రజలంతా ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రజలంతా ముక్తకంఠంతో జగనకే జైకొడుతున్నారన్నారు. కావలిలో కూడా వైఎస్సార్‌సీపీ తరఫున ఫ్యాన్ గుర్తుపై తాను, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని తెలిపారు. ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వచ్ఛందంగా, బాధ్యతగా ముందుకు రావడంపై కృతజ్ఞతలు తెలియజేశారు.

సకుటుంబ సమేతంగా ఓటేసిన ఎమ్మెల్యే

కావలి: కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరులో ఏర్పాటు చేసిన 131వ పోలింగ్ కేంద్రంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సకుటుంబ సమేతంగా సోమవారం తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటర్లతో కలిసి క్యూలో వెళ్లిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి తన సతీమణి ఆదిలక్ష్మి, కుమారుడు బాలసాకేత్ రెడ్డి, కోడలు మహిమా రెడ్డి, కుమార్తె సంహిత, అల్లుడు అఖిలేశ్వర్‌రెడ్డితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.



ఓటేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సతీమణి ఆదిలక్ష్మి, కుమారుడు, కోడలు, కుమార్తె, అల్లుడు

జగనన్న సేవలు ఎలా మర్చిపోతాం

'కరోనా సమయంలో జగనన్న పరిపాలనలో ఆయన అందించిన సేవలు ఎలా మర్చిపోతాం' అంటూ ఓటు వేసేందుకు చెన్నై నుంచి కావలిలోని ఒక పోలింగ్ బూత్ వద్దకు వచ్చిన దివ్యాంగురాలు' ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డితో భావోద్వేగంగా తన మనస్సులోని మాటలు చెప్పింది. ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆ బూత్ వద్దకు వెళ్లారు. ఆమె ఎమ్మెల్యేను చూడగానే ఆయన్ను పిలవడంతో దగ్గరకు వెళ్లాడు. ఆమె మాట్లాడుతూ కావలిలో ఉన్న తనకు వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, మీరు (ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి) అందరూ నాకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించి ఆదుకున్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉండడం వల్లనే కదా నాకు కరోనా కష్టకాలంలో సహాయం అందింది. ఆ రోజుల్లో సంతోష పడ్డాను. నేను జగనన్నకు ఏమి ఇచ్చి రుణం తీర్చుకోలేను. కనీసం ఓటు వేసి అయినా జగనన్నకు అండగా ఉన్నానని సంతప్తి పడాలని ఆ రోజే నిర్ణయం తీసుకున్నాను. అందుకే నన్ను ఎవరూ ఓటు అడగకపోయినా, నేనే చెన్నై నుంచి కావలికి వచ్చి ఓటు వేసి సంతప్తి పడ్డాను.' అని చెప్పింది.



ఓటేసేందుకు చెన్నై నుంచి వచ్చిన దివ్యాంగురాలిని పలుకరిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



కావలి: వీల్ చైర్‌లో ఓటుకు వచ్చిన వృద్ధురాలు

పోటెత్తిన ఓటింగ్

సాయంత్రం 5 గంటలకు 72.90 శాతం నమోదు

- ఉదయం నుంచే బూత్‌ల్లో బారులు తీరిన ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలకు తరలిన గ్రామీణ మహిళలు
- చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతం

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికల్లో 'గిరి'లో ఓటింగ్ పోటెత్తింది. సాయంత్రం 5 గంటల వరకు 72.90 శాతం పోలింగ్ నమోదైంది. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు చెదురు మదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో 323 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరడం కనిపించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలు పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొన్నారు. వృద్ధులు మేము సైతం అంటూ ఎండను లెక్క చేయకుండా మిట్ట మధ్యాహ్నం సమయంలో కూడా ఓటు వేసేందుకు కేంద్రాలకు తరలి వచ్చారు. గత సార్వత్రిక ఎన్నికలు పరిశీలిస్తే ఎప్పుడూ ఉదయం 9 గంటలపైనే పెద్ద సంఖ్యలో బారులు తీరిన దృశాలు కనిపించేవి. ఈ దఫా అందుకు భిన్నంగా పోలింగ్ ప్రారంభం కాక ముందే ఓటు వేసేందుకు బారులు తీరారు. వింజమూరు, దుత్తలూరు, కొండాపురం, వరికుంటపాడు మండలాల్లో అక్కడక్కడ కొన్ని చోట్ల ఈవీఎంలు మోరాయించడంతో పోలింగ్ ప్రక్రియ కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది.

స్వల్ప వివాదాలు

నియోజకవర్గంలో పలుచోట్ల టీడీపీ, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తల మధ్య చిన్న చిన్న ఘటనలు



కలిగిరి మండలం కందులవారిపాలెంలో వీల్ చైర్ లేక అవస్థలతో అవ్వ

చోటు చేసుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశంతో సమస్యలు సద్దుమణిగాయి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఉదయం నుంచే నియోజకవర్గం అంతా సుడిగాలి పర్యటన చేసి పోలింగ్ సరళిని పరిశీలించారు. పలు చోట్ల టీడీపీ కార్యకర్తలు ఆయన్ను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన సంయమనం పాటించడంతో ఎక్కడా వివాదాలు జరగలేదు. టీడీపీ నేతలు, కార్యకర్తలు ఉదయం నుంచే పలు కేంద్రాల వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులను రెచ్చకొట్టే ప్రయత్నాలు చేశారు. వరికుంటపాడు మండలంలో అంద్రవారిపల్లి, తూర్పు బోయమడుగుల, నార్తు కొండాయపాళెం, రామాపురం, తూర్పు రొంపిదొడ్ల, విరువూరు తదితర పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఘటనలు చోటు చేసుకున్నాయి. వింజమూరు మండలంలో బత్తినవారిపల్లి, వింజమూరు జిల్లా పరిషత్ బాలిక పాఠశాల కేంద్రం, గుండెమడుగుల, నల్లగొండ్లలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ నేతల మధ్య వాగ్వాదం జరిగింది.

పోలింగ్ జరిగిన తీరు

ఉదయం 9 గంటలకే 16.1 శాతం, 11 గంటలకు 24.64 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 52.16 శాతం, 3 గంటలకు 54.67 శాతం సాయంత్రం 5 గంటలకు 72.90 శాతం పోలింగ్ జరిగింది. నియోజకవర్గంలో పలు కేంద్రాల వద్ద సమయం దాటిన తర్వాత కూడ పెద్ద సంఖ్యలో ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు.

కలిగిరి: మండలంలో సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం కొన్ని పోలింగ్ బూత్‌ల్లో ఈవీఎంల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కొంత ఆలస్యంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గ్రామాల్లో ప్రజలు దూర ప్రాంతాల నుంచి కూడా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో ఓటింగ్ శాతంగా భారీగా పెరిగింది. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన వృద్ధులు, దివ్యాంగులకు కుటుంబ సభ్యులతో పోలింగ్ సిబ్బంది కూడా సహకారం అందించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి

కలిగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, వెలగపాడులోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పరిశీలించారు. పోలింగ్ సరళిని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, స్థానిక నాయకుడు పాలూరు కొండారెడ్డితో చర్చించారు.

సీతారామపురం: మండలంలోని 25 బూత్‌ల్లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. పలుచోట్ల ఈవీఎం ప్యాడ్‌లు మొరాయించడంతో అధికారులు సత్వరమే స్పందించి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించారు. సీతారామపురం, సింగారెడ్డిపల్లి, బసినేనిపల్లి గ్రామాల్లో స్వల్ప ఘటనల మధ్య పోలింగ్ కొనసాగింది. నారాయణప్పపేట, సీతారామపురం పోలింగ్ బూత్‌ల్లో రాత్రి 9



కలిగిరిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి

గంటలు దాటినా పోలింగ్ కొనసాగింది. ఓటర్లు ఉదయం నుంచే క్యూలో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం ఒక్కసారిగా గాలివాన రావడంతో పోలింగ్‌కు కొద్ది సేపు అంతరాయం కలిగింది. ఎన్నికల సరళిని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మండలంలోని పలు బూత్‌లను సందర్శించారు.

టీడీపీ వర్గీయుల దౌర్జన్యం

సీతారామపురం, బసినేనిపల్లి గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల్లోకి టీడీపీ వర్గీయులు పదుల సంఖ్యలో ప్రవేశించడంతో ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ వారిపై దౌర్జన్యం చేశారు. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టడంతో పరిస్థితి సర్దుమణిగింది.

పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు

దుత్తలూరు: మండలంలోని 32 పోలింగ్ బూత్‌ల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగినప్పటికీ కొన్ని పోలింగ్ బూత్‌ల్లో ఈవీఎంలు మొరాయించాయి. మండలంలోని రెడ్లదిన్నె పోలింగ్ బూత్‌లో అధికారుల అవగాహనా లేమితో ఓటర్లు చాలా ఇబ్బందులు పడ్డారు. 20 నిమిషాలకు కనీసం ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కు వినియోగించుకోలేక రాత్రి పోలింగ్ ముగిసే సమయం వరకు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. నందిపాడు, సోమలరేగడ గ్రామాల్లో కూడా కొంత సమయం వరకు ఈవీఎంలు మొరాయించడంతో ఇబ్బందులు పడ్డారు. లక్ష్మీపురంలోని 121 బూత్‌లో కొంతమేర ఓటింగ్ జరిగిన తర్వాత ఈవీఎం మొరాయించడంతో మరో ఈవీఎం ఏర్పాటు చేసి ఓటింగ్‌ను నడిపించారు. ఉదయం నుంచే మహిళలు ఓటింగ్‌లో పాల్గొనడం విశేషం.

స్వల్ప ఘటనలు మినహా ప్రశాంతం

వరికుంటపాడు: మండలంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ స్వల్ప ఘటనలు మినహా మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లోని 39 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసింది. పలు గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో 7 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగ్ ప్రక్రియ కొంత మేర ఆలస్యంగా ప్రారంభమైంది. ఉదయం నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలైన్లలో ఓటర్లు బారులు తీరారు. విరువూరు పోలింగ్ కేంద్రంలో వసతులు సక్రమంగా లేకపోవడంతో ఓటర్లు పలు ఇబ్బందులు పడ్డారు. వరికుంటపాడులోని పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు ప్రారంభంలోనే మొరాయించాయి. జడదేవి, తూర్పురొంపి దొడ్ల గ్రామాల్లో ఇరువర్గాల మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకుని సర్దుబాటు చేశారు. విరువూరు పోలింగ్ కేంద్రంలో ఓ వృద్ధురాలి ఓటు విషయమై ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసుల చొరవతో సద్దుమణిగింది. మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ పరిశీలించి అక్కడి నాయకులను సరళిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో సాయంత్రం ఉన్న పలంగా అకాల భారీ వర్షం కురవడంతో ఓటర్లు, పోలింగ్ సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. ఓటర్లు క్యూలైన్లో ఉండడంతో పలు కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు.

చోడవరంలో స్వల్ప ఘర్షణ

జలదంకి: మండలంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ స్వల్ప ఘటనలు మినహా ప్రశాతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారందరినీ ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. మండలంలోని జలదంకి, బ్రాహ్మణక్రాక, వేములపాడు తదితర గ్రామాల్లో ఈవీఎంలు మోరాయించడంలో పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. అనంతరం ఎన్నికల అధికారులు ఈవీఎంలను సరి చేయడంతో యథావిధిగా పోలింగ్ సాగింది. చోడవరం 290 పోలింగ్ బూత్‌లో ఏజెంట్ల మధ్య వాగ్వాదం జరిగింది. గ్రామంలో ఒక మహిళకు కళ్లు పూర్తిగా కనిపించవు, ఆమె ఓటు వేసేందుకు ఆమె బంధువును పోలింగ్ కేంద్రంలోని తీసుకొచ్చింది. అయితే పోలింగ్ బూత్‌లో టీడీపీ ఏజెంట్లు ఆమె మాత్రమే ఓటు వేయాలన్నారు. దీనికి వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు ఆమెకు పూర్తిగా కళ్లు కనిపించవు కాబట్టి ఆమె తాను తీసుకొచ్చిన వ్యక్తిని ఆమెకు సహాయంగా ఉండాలని సూచించారు. దీంతో అక్కడ ఉన్న ఏజెంట్లు వాగ్వాదానికి దిగారు. పోలీసులు ఇరువర్గాలను అడ్డుకుని అక్కడ నుంచి అందరిని పోలింగ్ కేంద్రం నుంచి బయటకు పంపించారు. దీంతో ఎస్సీ కాలనీ వద్ద టీడీపీ అనుచరులు వైఎస్సార్‌సీపీ సానుభూతి పరుడి బైక్‌ను అటకాయించి అతనిపై దాడికి దిగారు. దీంతో పోలీసులు పికెట్ ఏర్పాటు చేసి ఎలాంటి గొడవలు జరుగుకుండా అడ్డుకున్నారు. దీంతో పోలింగ్ దాదాపు 2 గంటలు ఆలస్యం అవ్వడంతో రాత్రి 9 గంటల వరకు సాగింది.

కొండాపురం: మండలంలో 19 పంచాయతీల్లో సార్వత్రిక ఎన్నికలు సోమవారం రాత్రి 9.30 గంటల వరకు కొనసాగాయి. ఎండ తీవ్రతతో ఉదయం ఎన్నికల ప్రారంభ సమయానికే 47 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం ఎండ కారణంగా రెండు గంటల పాటు ఓట్ల శాతం మందకొడిగా సాగింది. తిరిగి 3 గంటల నుంచి ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేందుకు క్యూలో నిలబడ్డారు.



అప్పసముద్రంలో 5 గంటల సమయంలో బారులు తీరిన ఓటర్లు




కలిగిరి: కుమ్మరకొండూరులో ఓటు వేయడానికి బారులు తీరిన మహిళలు

ఎలక్షన్ రిజర్వ్ ఉద్యోగుల ఆందోళన

ఉదయగిరి: ఎన్నికల విధుల నిర్వహణ భాగంలో రిజర్వ్‌లో ఉంచిన ఉద్యోగులకు కనీస వసతులు లేకపోవడమే కాకుండా ఆహారం కూడా ఇవ్వడం లేదంటూ సోమవారం రాత్రి ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ ఎదుట ఆందోళన చేశారు. సుమారు 50 మంది సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచారు. వారిలో చాలా మంది మహిళలు ఉన్నందున వారికి వాష్ రూమ్స్‌లు లేకపోవడంతో మానసిక వేదనకు గురి అవుతున్నట్లు చెప్పారు. వాస్తవంగా రిజర్వ్‌లో ఉన్న వారిని రిలీవ్ చేసి పంపాల్సి ఉన్నా.. పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కుప్పకూలిన రిసెప్షన్ సెంటర్



ఉదయగిరిలో భారీ వర్షానికి కూలిన ఈవీఎంల రిసెప్షన్ సెంటర్ టెండ్లు

వరికుంటపాడు, ఉదయగిరి, సీతారామపుం మండలాల్లో సాయంత్రం 4 గంటల నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడడంతో ఓటర్లు చాలా ఇబ్బంది పడ్డారు. పలు చోట్ల టెంట్లు నేల కూలాయి. ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న ఈవీఎంల రిస్పెన్షన్ సెంటర్ వద్ద టెంట్లు, బారికేడ్లు నెలకూలాయి. ఆ ప్రాంతం అంతా నీటితో నిండిపోయింది. దీంతో ఈవీఎంలు రిసీవ్ చేసుకునేందుకు అడ్డంగా పడిన టెంట్లను తొలగించడం సాధ్యం కాకపోవడంతో ప్రత్యామ్నాయం కోసం పరిశీలించారు. మరో ప్రాంతంలో ఈవీఎంలు భద్రపరిచేందుకు టీడీపీ నేతలు అంగీకరించలేదు. దీంతో ప్రత్యామ్నాయంగా మరో పక్క ప్రహరీ కూల్చి అటువైపుగా కౌంటర్ ఏర్పాటు చేశారు.



దాసరిపల్లిలో ఓ వృద్ధురాలు ఓటు వేసి వస్తున్న దృశ్యం



వింజమూరులో వీల్ చైర్‌లో ఓటింగ్‌కు వస్తున్న దివ్యాంగురాలు



వరికుంటపాడు ఆంధ్రవారిపల్లి బూత్‌లో ఓటు వేసిన యువ ఓటర్లు



తూర్పుబోయమడుగులలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో బార్లు తీరున ఓటర్లు



దివ్యాంగురాలిని ఓటు వేసేందుకు తీసుకెళుతున్న దృశ్యం



సీతారామపురంలో బారులుదీరిన ఓటర్లు



జలదంకిలో పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరిన ఓటర్లు



దుత్తలూరులో బారులుతీరిన ఓటర్లు



రెడ్లదిన్నెలో రాత్రి సమయంలో క్యూలైన్లో నిల్చున్న ఓటర్లు

ఆత్మకూరు: హిల్‌రోడ్డులోని ఉన్నత పాఠశాల కేంద్రంలో ఉదయం 6.30 గంటలకే ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు





వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి మోసుకొస్తున్న కుటుంబ సభ్యుడు



ఓటేసేందుకు వీల్‌చైర్‌లో వస్తున్న వృద్ధురాలు

పోటెత్తి.. ఓటెత్తి

ఓటర్లలో చైతన్యం వెల్లివిరిసింది. ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. ఆత్మకూరు నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ స్వల్ప ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. తొలుత అధికారులు మాక్‌పోలింగ్ నిర్వహించారు. అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్‌ను ప్రారంభించారు. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ ఆ తరువాత ఊపందుకుంది. ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి బారులు తీరడంతో పోలింగ్ శాతం గణనీయంగా నమోదైంది.

–సాక్షి, నెట్‌వర్క్



సోమశిల: చంటి బిడ్డతో పోలింగ్ కేంద్రానికి వచ్చిన మహిళ



మర్రిపాడు: ఓటేసిన మేకపాటి కుటుంబసభ్యులు



చంటిబిడ్డతో ఓటేసేందుకు వస్తున్న యువతి

పోలింగ్ సరళి ఇలా..

సమయం	పోలింగ్ శాతం
9 గంటలు	8.00
11 గంటలు	15.62
ఒంటి గంట	41.03
3 గంటలు	57.06
5 గంటలు	67.21

- ఆత్మకూరు పట్టణంలోని హిల్‌రోడ్డు, మేదరవీధిలోని మండల ప్రజాపరిషత్ వెస్ట్ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి కనిపించారు.
- పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈవీఎం మొరాయించడంతో ఉదయం 8.10 గంటలకు పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఉర్దూ పాఠశాలలోని 148వ బూత్‌లోని ఈవీఎం పలుమార్లు మొరాయించడంతో పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. అదే బూత్‌లో సాయంత్రం 4 గంటలకు ఈవీఎం మరోమారు మొరాయించడంతో గంటన్నర పాటు పోలింగ్ నిలిచిపోయింది. సాయంత్రం 5.40 గంటలకు తిరిగి పోలింగ్‌ను ప్రారంభించారు.
- పట్టణంలోని మండల పరిషత్ వెస్ట్ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సాయంత్రం 6 గంటలకు ఒక్కో బూత్ వద్ద 300 నుంచి 500 మంది ఓటర్లు క్యూలైన్లలో వేచి ఉండడంతో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఆత్మకూరు సీఐ జీ వేణు పోలింగ్ కేంద్రాల గేట్లు బంద్ చేయించి పోలింగ్ సజావుగా జరిగేలా పర్యవేక్షించారు.
- పట్టణంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలోని 143 నంబర్ పోలింగ్ బూత్‌లో అధికారులు అవగాహన లేకుండా 1470 మందికి ఓటు హక్కు కల్పించడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. గతంలో ఇక్కడ 143, 143 ఏ బూత్‌లు ఏర్పాటు చేసేవారు. 6, 7, 8 వార్డులకు చెందిన ఓటర్లకు సంబంధించి ఈ దఫా ఒకే ఒకే బూత్‌ను ఏర్పాటు చేయడంతో రాత్రి 8గంటలకు వరకు పోలింగ్ కొనసాగింది. దీంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. ఈ బూత్‌లో నడవలేని వారి కోసం ఏర్పాటు చేసిన వీల్‌చైర్లు మరమ్మతులకు గురవడంతో వారిని కుర్చీలు,బుజాలపై మోసుకుని రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్న సమయంలో వీల్‌చైర్లను మార్పు చేశారు. అధికారుల తీరుపై ఓటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.
- పట్టణంలోని జెడ్పీ వెస్ట్ ఉన్నత పాఠశాల, ఎంపీపీ వెస్ట్ ప్రాథమిక పాఠశాల, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.
- ఆత్మకూరురూరల్ మండలంలో స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఓటు వినియోగించుకున్నారు. గండ్లవేడులో టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్యన స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. వెంటనే పోలీసులు స్పందించి పరిస్థితిని చక్కదిద్దారు. బొటికర్లపాడులో వైఎస్సార్‌సీపీకి ఓట్లు అధికంగా పడుతున్నాయన్న అక్కసుతో టీడీపీ నాయకులు దాడులకు ప్రయత్నించారు.
- చేజర్ల మండలంలో స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. చేజర్లలోని 263, 264, 265వ పోలింగ్ బూత్‌ల వద్ద ఓటు వేసే విషయంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్య ఘర్షణ జరిగి స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.
- చేజర్ల, చిత్తలూరు, కోటితీర్థం తదితర గ్రామాల్లో ఈవీఎంలను సెట్ చేసే క్రమంలో పోలింగ్ కొంత ఆలస్యంగా ప్రారంభమైంది.
- చేజర్లతో పాటు చిత్తలూరు, ఆదూరుపల్లి, తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.
- అనంతసాగరం మండలంలో స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. మండలంలో 83.5 శాతం పోలింగ్ నమోదైంది. లింగంగుంటలో ఉదయం, సాయంత్రం ఈవీఎంలు మొరాయించగా అధికారులు వెంటనే పరిస్థితిని చక్కదిద్ది పోలింగ్‌ను కొనసాగించారు. మినగల్లులోనూ ఈవీఎం మొరాయించగా అధికారులు మరమ్మతులు చేపట్టి పోలింగ్‌ను పునరుద్ధరించారు.
- అనంతసాగరం మండలం కమ్మవారిపల్లిలో ఓటు వేసే క్రమంలో యువకులు, పెద్దల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఈ క్రమంలో పోలీసు సిబ్బంది అడ్డుకునే ప్రయత్నం చేయగా రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్‌పై యువత ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఏఎస్‌పేట మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అనుమసముద్రంలో పోలింగ్ ఆలస్యంగా ముగిసింది. అబ్బాసాహెబ్‌పేట పోలింగ్ కేంద్రంలో సాయంత్రం ఈవీఎం మొరాయించడంతో గంట పాటు పోలింగ్ నిలిచింది. అధికారులు వేరే ఈవీఎంను ఏర్పాటు చేసి పోలింగ్‌ను పూర్తి చేశారు. మండలంలో 85.55 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం ఓటర్లు 27,643 ఉండగా, 23,374 మంది ఓటు వినియోగించుకున్నారు.
- మర్రిపాడు మండలంలో స్వల్ప ఘటననలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 35,364 మంది ఓటర్లు ఉండగా, 82 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చుంచులూరులో వైఎస్సార్‌సీపీకి ఓట్లు అధికంగా పడుతున్నాయనే అక్కసుతో వైఎస్సార్‌సీపీ నాయకులను టీడీపీ నాయకుడు దుర్భాషలాడగా పోలీసులు జోక్యం చేసుకుని సర్దుబాటు చేశారు.
- మర్రిపాడు, ఇర్లపాడులో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్‌కు కొద్దిసేపు అంతరాయం నెలకొంది. పోలింగ్ అధికారులు మరమ్మతులు చేపట్టి పోలింగ్‌ను కొనసాగించారు.
- బ్రాహ్మణపల్లి పోలింగ్ కేంద్రంలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దంపతులు, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- సంగం మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 76.17 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు ముందే ఓటర్లు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకుని బారులుతీరారు.
- సంగం జెడ్పీహైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.
- సంగం మండలం చెన్నవరప్పాడులో ఓ మహిళ ఓటు వేసే క్రమంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ శ్రేణుల మధ్య చెలరేగిన వివాదం ఘర్షణకు దారితీసింది. వైఎస్సార్‌సీపీకి చెందిన ఓ వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. సీఐ రవినాయక్ నేతృత్వంలో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని చక్కదిద్దారు.

ఓటేసి.. స్ఫూర్తిని చాటి

ఆత్మకూరు: పోలింగ్ డే అంటే కొందరికి పండగ. ఆ రోజు ఓటేసేందుకు వెళ్లక కొందరు బద్ధకస్తులు ఇళ్లకే పరిమితమై టీవీలు చూస్తూ కాలక్షేపం చేస్తుంటారు. అలాంటి వారికి ఆదర్శంగా నిలిచారు కొందరు దివ్యాంగులు, వృద్ధులు. ఉత్సాహంగా ఓటు వేసి స్ఫూర్తిని చాటారు. పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద 80 ఏళ్ల వృద్ధురాలు ఎల్లమ్మ మనుమడి బైక్‌పై వచ్చి ఓటును వినియోగించుకుంది. మరో వృద్ధురాలు వెంకటసుబ్బమ్మ నడవలేని పరిస్థితుల్లో వీల్‌చైర్‌లో వచ్చి ఓటును వినియోగించుకుంది. అలాగే పూర్తిగా నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైన తూర్పువీధికి చెందిన 85 ఏళ్ల షేక్ బద్రున్నీసా తన ఓటును వేసేందుకు ఆటోలో అతి కష్టం మీద వచ్చింది. సీఐ జీ వేణు మరికొందరి సాయంతో ఆమెను కుర్చీలో మోసుకుంటూ వెళ్లి ఓటు వేయించారు. 7వ వార్డు టెంకాయతోపుకు చెందిన దివ్యాంగురాలు భాను చిత్ర కళ ఉత్సాహంగా పోలింగ్ కేంద్రానికి చేరుకుని తన ఓటును వినియోగించుకున్నారు. జ్యోతినగర్‌లో నడవ లేని స్థితిలో ఉన్న వెంకమ్మ అనే వృద్ధురాలిని మోసుకుంటూ పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చి ఓటు వేయించారు.



ఆత్మకూరు: వెస్ట్ పాఠశాల వద్ద సాయంత్రం 6 గంటల సమయంలో క్యూలో ఓటర్లు



ఆత్మకూరు: జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో సాయంత్రం 6 గంటలకు క్యూలో ఓటర్లు



ఆత్మకూరు: టెక్కే ఉర్దూ పాఠశాల కేంద్రంలో ఉదయం 6.30 గంటలకే బారులుతీరిన ఓటర్లు



ఆత్మకూరులోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



వృద్ధుడ్ని వీల్‌చైర్‌లో తీసుకొస్తున్న వలంటీర్లు



చేజర్ల: ఆదూరుపల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి



సోమశిల: ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు



వృద్ధురాలిని కుర్చీలో తీసుకొస్తున్న సీఐ వేణు



ఓటేసిన దివ్యాంగురాలు



ఓటు వేసేందుకు మనుమడితో బైక్‌పై వృద్ధురాలు



తొలి ఓటు వేసిన ఆనందంతో యువతి



సంగం: చెన్నవరప్పాడులో ఘర్షణ పడిన ఇరువర్గాలతో మాట్లాడుతున్న సీఐ రవినాయక్